'డీఎంహెచ్‌వో'ల నియామకంలో అవినీతి

- మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే రెగ్యులర్ డీఎంహెచ్‌వో
- బదిలీ చేయకుండానే ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో నియామకం
- పైరవీలు, భారీ మొత్తంలో చేతులు మారాయని ఆరోపణలు

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని 13 జిల్లాలకు వైద్యారోగ్య శాఖ ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోలను నియమించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ నియామకాలపై వైద్యవర్గాల నుంచి తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైరవీలు చేసుకున్నవారికే పోస్టింగ్‌లు ఇచ్చారని, భారీ మొత్తంలో చేతులు మారాయని వైద్యులు, వైద్య సంఘాల్లో చర్చ జరుగుతున్నది. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారాజ్యంగా నియామకాలు జరిగినట్టు చెబుతున్నారు. ఇందుకు మహబూబ్‌నగర్ జిల్లాను ఉదాహరణగా చూపుతున్నారు. మహబూబ్‌నగర్ రెగ్యులర్ డీఎంహెచ్‌వోగా డాక్టర్ పద్మ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె కొనసాగుతుండగానే.. ఇంచార్జి డీఎంహెచ్‌వోగా డాక్టర్ కే కృష్ణను మంగళవారం నియమించారు. రెగ్యులర్ డీఎంహెచ్‌వోను బదిలీ చేయకుండానే, పోస్టును ఎలా వేకెన్సీగా చూపారని, ఎలా ఇంచార్జి డీఎంహెచ్‌వోను నియమించారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై మంగళవారం రాత్రి మహబూబ్‌నగర్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో సంప్రదించగా.. ఇంచార్జి డీఎంహెచ్‌వో నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు వచ్చాయని, కానీ డాక్టర్ పద్మకు సంబంధించి బదిలీ ఉత్తర్వులేమీ రాలేదని తెలిపాయి. మిగతా జిల్లాల పోస్టింగ్‌పైనా వైద్య సంఘాలు భగ్గుమంటున్నాయి. వర్టికల్ పద్ధతిలో సీనియార్టీ ప్రకారమే ఈ పోస్టులు భర్తీచేయాలని, ఏడీపీహెచ్‌వోలకు డీఎంహెచ్‌వో బాధ్యతలు ఇవ్వొద్దని తాము ఎన్నాళ్లుగానో పోరాడుతున్నామని తెలిపాయి. కొన్నాళ్లుగా డీఎంహెచ్‌వోల నియామకాలు ఆగడానికి కూడా కారణం ఇదేనని పేర్కొన్నాయి. మరోవైపు ప్రస్తుతం సివిల్ సర్జన్లకు పదోన్నతులపై డీపీసీ పెండింగ్‌లో ఉన్నదని గుర్తు చేస్తున్నాయి. డీపీసీ పూర్తిచేసి, పదోన్నతులు ఇచ్చిన తర్వాత డీఎంహెచ్‌వో పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా, ఆగమేఘాల మీద ఎందుకు నియామకాలు జరిపారన్న చర్చ జరుగుతున్నది. పైరవీలు, భారీ మొత్తంలో చేతులు మారటంతోనే ఇలా అడ్డగోలుగా నియామకాలు జరిపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రిమాండ్‌కు సబ్ రిజిస్ట్రార్ జ్యోతి

- నకిలీపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన కేసులో అరెస్ట్
- కుత్బుల్లాపూర్‌లో పనిచేసినప్పుడు అక్రమాలు

జీడిమెట్ల, అక్టోబర్ 29: ఖాళీ స్థలానికి సంబంధించిన యజమాని మృతి చెందినట్టు నకిలీపత్రాలు సృష్టించి, ఆ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న కేసులో కుత్బుల్లాపూర్ పూర్వ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని జీడిమెట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జ్యోతిని మేడ్చల్ కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. ప్రస్తుతం ఆమె నాంపల్లిలోని చిట్స్ అండ్ ఫైనాన్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్ వెంకటాద్రినగర్‌లో ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు 200 గజాల ఖాళీ స్థలం ఉన్నది. అయితే, పద్మజారెడ్డి అనే మహిళా నేత ఆ స్థల యజమాని సురేశ్ 1992లో చనిపోయినట్టు మరణ ధ్రువీకరణపత్రం, నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డులు సృష్టించారు. 2023 ఫిబ్రవరిలో సుభాష్‌నగర్‌కు చెందిన పద్మజారెడ్డి చెల్లెలు నాగిరెడ్డి, కోమల కుమారి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారు. వీరికి సహకరించిన అప్పటి కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఈ నెల 4న పద్మజారెడ్డితోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిషేధిత జాబితా నుంచి ప్రభుత్వ భూముల తొలగింపు సరికాదు: హైకోర్టు

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేటలోని సర్వే నంబర్ 63లో ప్రభుత్వానికి చెందిన 78 ఎకరాల్లో 52 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ గతంలో ఆ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. కలెక్టర్ ఉత్తర్వులు సరికాదని, ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం ద్వారా రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించడం చెల్లదని జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం వెలువరించిన తీర్పులో స్పష్టం చేశారు.

జస్టిస్ లక్ష్మణరావుకు హైకోర్టు నివాళి

అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు తెలంగాణ హైకోర్టు ఘనంగా నివాళులర్పించింది. ఈనెల 17న హైదరాబాద్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి: రవి

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : పరిశ్రమలు కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్యానికి ప్రాధాన్య తనివ్వాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు, మార్గదర్శకాలను ఉల్లంఘించే పరిశ్రమలను మూసివేస్తామని హెచ్చరించారు. మంగళవారం సనత్‌నగర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కేంద్ర కార్యాలయంలో ఆయన అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇవేం సెక్షన్లు.. అమలులో సవాళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): కొత్త సెక్షన్లపై పట్టు దొరక్క పోవటంతో ఇబ్బందిగా మారుతోందని క్షేత్రస్థాయి పోలీసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మంగళవారం డీజీ పీ జితేందర్, సీఐడీ డీజీ శిఖాగోయెల్, టెక్నికల్ ఏడీజీ వీవీ శ్రీనివాస్ నేతృత్వంలో సీపీలు, ఎస్పీలు, డీసీపీలు, ఏసీపీలు, ఎస్డీపీవోలు, ఎస్‌హెచ్‌వోలతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్‌హెచ్‌వోలు.. కేసుల నమోదులో ఎదురవుతున్న సవాళ్లను ఉన్నతాధికారులకు ఏకరువు పెట్టారు. ఈ–సాక్ష్యం యాప్‌ను వర్చువల్ మీటింగ్‌లో అవగాహన కల్పించారు.

మైనర్‌పై లైంగికదాడి కేసు..

అమెరికాలో తెలుగు వ్యక్తి అరెస్ట్

- వర్జీనియాలో ఫణి తాళ్లూరు అరెస్ట్
- 'స్వచ్ఛ బయో' హర్షతో ఆర్థిక సంబంధాలు
- నేరం రుజువైతే 60 ఏండ్లు జైలు
- వర్జీనియా యాష్‌బర్న్‌లో కలకలం

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): అమెరికాలో మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన ఫణి తాళ్లూరు అనే తెలుగు వ్యక్తిని అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. తెలుగువాళ్లు అత్యధికంగా ఉండే వర్జీనియా యాష్‌బర్న్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అమెరికాలో నివసిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్‌రెడ్డికి, వివాదాస్పద కంపెనీ 'స్వచ్ఛ బయో'కు చెందిన హర్ష పసునూరికి ఫణి తాళ్లూరు సన్నిహితుడని ఎన్నారై వర్గాలు తెలిపాయి. ఇటీవల సీఎం అమెరికా పర్యటనలో తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటుకు స్వచ్ఛ బయో కంపెనీ ఒప్పందం కుదుర్చుకోగా, అది ఫేక్ కంపెనీ అని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. హర్ష పసునూరి, ఫణి తాళ్లూరు వర్జీనియా రాష్ట్రం యాష్‌బర్న్ ప్రాంతంలో ఎదురెదురు ఇండ్లలోనే ఉంటారని ఎన్ఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలోనూ ఫణి తాళ్లూరు పాల్గొన్నారని, కీలకంగా వ్యవహరించారని అంటున్నారు. ఫణి తాళ్లూరు కొన్నేళ్లుగా హర్ష పసునూరి, జగదీశ్‌రెడ్డి ఎనుములతో వ్యాపారాలు చేస్తున్నట్టు తెలిసింది. అంతే కాదు.. తెలుగు రాష్ట్రాల్లో 'బిగ్' సంచలనం అంటూ వచ్చిన ఓ చానెల్ యజమానికి కూడా హర్ష పసునూరి, ఫణి తాళ్లూరుతో సన్నిహిత బంధం ఉన్నదని చెప్తున్నారు. రేవంత్‌రెడ్డి ఎప్పుడు అమెరికా వెళ్లినా వీళ్లే అన్నీ చూసుకుంటారని అమెరికా ఎన్నారై వర్గాలు చెప్తున్నాయి. రేవంత్ వీరి ఇండ్లలోనే ఉండేవారని కూడా అంటున్నారు.

ఖరీదైన గిఫ్టులు ఇచ్చి...

అమెరికా మీడియా, స్థానిక తెలుగు కమ్యూనిటీ తెలిపిన వివరాల మేరకు.. ఫణి తాళ్లూరు తనపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డారని ఓ మైనర్ ఇటీవల ఫిర్యాదు చేసింది. 2022లో తాను 11 ఏండ్ల వయసులో ఉన్నప్పటి నుంచి ఫణి లైంగికంగా వేధించడం మొదలుపెట్టాడని, రెండేండ్లపాటు పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని బాధితురాలు వాంగ్మూలం ఇచ్చింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసిన పోలీసులు ఈ నెల 7వ తేదీన ఫణి తాళ్లూరును అరెస్ట్ చేశారు. ఆయనపై గతంలోనూ కేసులు ఉండటంతో ఈసారి కోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. నేరం నిరూపితమైతే ఆయనకు 60 ఏండ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉన్నదని న్యాయ నిపుణులు చెప్తున్నారు.

'మేనేజ్' చేసే ప్రయత్నం?

ఫణిని కాపాడేందుకు తెలుగు కమ్యూనిటీలోని కొందరు పెద్దమనుషులు తీవ్రంగా ప్రయత్నించారని, తమ రాజకీయ పలుకుబడిని కూడా ఉపయోగించారని సోషల్ మీడియాలో అక్కడి తెలుగు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘటన గురించి తెలియకుండా కొందరు పెద్దలు 'మేనేజ్' చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒక న్యూస్ చానల్, ఒక వెబ్‌సైట్‌లో తప్ప మరెక్కడా ఈ వార్త కనిపించకపోవడమే ఇందుకు నిదర్శనంగా చెప్తున్నారు.

గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్

- ముగ్గురిపై పోక్సో కేసు నమోదు
- నిందితులపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల డిమాండ్

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 29: ఓ గిరిజన బాలికపై సామూహిక లైంగికదాడి జరిగిన ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం.. పదోతరగతి చదువుతున్న బాలిక ఆదివారం సాయంత్రం ఇంటివద్ద ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడు మాయమాటలతో మడద రోడ్డులోని ఒక పాడుపడిన గదిలోకి తీసుకెళ్లాడు. అనంతరం మరో ఇద్దరు యువకులను పిలిపించాడు. ముగ్గురు కలిసి బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డారు. కూతురు కనిపించడం లేదని బాలిక తల్లి వెతుకుతుండగా కొన్ని గంటల అనంతరం బాలికను ఇంటికి సమీపంలో దించివెళ్లారు. బాలికకు మూర్ఛ సమస్య ఉండటంతో తల్లి ఎక్కువగా ప్రశ్నించలేదు. ఏం జరిగిందనే విషయాన్ని సోమవారం కూతురిని ఆరాతీసింది. లైంగికదాడి విషయం చెప్పడంతో సోమవారం ఆమె హుస్నాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బాలికను సిద్దిపేట దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. బోనాల శేఖర్, మల్యాల ప్రభాస్, గుర్రం భరత్‌ను అరెస్ట్ చేసి పోక్సో కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్టు ఏసీపీ తెలిపారు.

సెల్‌ఫోన్‌లో చిత్రీకరణ?

లైంగికదాడికి పాల్పడిన సమయంలో ముగ్గురు యువకులు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించినట్టు తెలిసింది. ఘటనా స్థలంలో మరో ఇద్దరు బాలురు ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలినట్టు సమాచారం.

నిందితులపై చర్యలు తీసుకోవాలి..

లైంగికదాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతినాయక్, టీజీవీఎస్ జిల్లా ఇన్‌చార్జి తిరుపతినాయక్, లంబాడా ఐక్య వేదిక జోనల్ ఇన్‌చార్జి గుగులోతు లక్పతినాయక్, గిరిజన నాయకులు రైనానాయక్, మాలోతు రాజునాయక్ డిమాండ్ చేశారు. గిరిజన బాలికపై దాడులను అరికట్టాలని, నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు.

కామారెడ్డిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ధర్నా చేస్తున్న విద్యార్థులు

సీఎం సారూ.. ఈ ఆందోళన లెందుకు?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులిస్తే వీళ్లెందుకు రోడ్డెక్కారు?
- నిజామాబాద్, కామారెడ్డి, మిర్యాలగూడలో విద్యార్థి సంఘాల ఆందోళన

కామారెడ్డి/మిర్యాలగూడ, అక్టోబర్ 29: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో చేపట్టిన ఆందోళనలో ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఉండే ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం మీడియాతో చిట్‌చాట్‌లో మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ నిధులు విడుదల చేశామని పేర్కొనడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు

గుట్టలో 2 నుంచి కార్తీక మాసోత్సవాలు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 29 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నట్టు ఈవో భాస్కర్‌రావు మంగళవారం తెలిపారు. యాదగిరిగుట్ట క్షేత్రంలో కార్తీక మాసంలో అత్యధిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని, అందుకను గుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

సంధ్య 35 - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా - బిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
పెన్నేషన్ 70 ఎ/సి - భైరతాబాద్
అంబిలి - సికింద్రాబాద్ 11.00,9.00
ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15
ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.15,10.40PM
జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ 12.00,4.50,10.40PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM
సత్యవెక్షిస్ మాల్ - కవాడిగూడ 2.15,10.40PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.30AM,8.00PM
పివిఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM
గలేరియా - పంజాగుట్ట 7.20,10.10PM
పివిఆర్ ఎంబిఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM
పివిఆర్ - మూసారంబాగ్ 2.00,7.55PM
ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM
ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM
ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.20,8.10PM
PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM
CCPL - మల్కాజ్‌గిరి 11.00AM,8.15PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
తాళ్ళూరి - ఇ.సి.వి.ఎల్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
హంధ - శాలిబండ 12.00,5.20PM
మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
మూవీటైమ్ ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 2.00,1.00PM
మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM,6.15PM
సిపి స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40AM,4.25PM
సిపిఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
పీపుల్ సినిమాస్ - నల్లగండ్ల 11.30AM,7.40PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.30AM,10.20PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.30AM,7.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00AM,7.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.30AM,8.00PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00AM
సిపిమార్ట్ - ఆర్.సి.పురం 10.45AM,7.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
GLOBAL CINEMAS LLP

దీపావళి శుభాకాంక్షలతో....
తమిళ్ వెర్షన్
రేపే బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.45, 11.50,7.55,11.00 PM
జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ 11.15,6.25,10.00 PM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.45,3.15,6.45,10.15PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,4.10,11.10PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.35,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 9.30,12.00,4.15,7.35,11.00
CCPL - మల్కాజ్‌గిరి 12.55,7.45PM
లులు మాల్ - కూకట్‌పల్లి 12.40,7.45
మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,4.05,7.45PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,3.55,7.20PM
ఏషియన్‌రాధిక - కాప్రా 4.30PM
ఎఎఎ - అమీర్‌పేట్ 4.20PM
ఎఎంబి - గచ్చిబౌలి 4.45 PM
GLOBAL CINEMAS LLP

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
లక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.15,9.15
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40
పివిఆర్.కె - బంజారాహిల్స్ 4.10PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20PM
నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.00,1.50,7.35,11.00
నెక్సస్ గచ్చిబౌలి - పంజాగుట్ట 12.40,7.25,11.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20,4.05,10.40
పివిఆర్ - మూసారంబాగ్ 4.00,10.35PM
ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 2.10PM
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.25,11.00PM
ATRIUM మాల్ - గచ్చిబౌలి 3.30,7.05PM
PRISM మాల్ - గచ్చిబౌలి 7.05PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.10,7.20PM
CCPL - మల్కాజ్‌గిరి 2.00PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 12.30,7.30PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.00PM, హంధ 11.05PM
సత్యవెక్షిస్ మాల్ - కవాడిగూడ 1.15,7.30PM
అశోక - వై.జంక్షన్ 5.00,10.40PM
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 3.40PM
మిరజ్ సినిమాస్ - ఐడిఎల్ 1.00PM
మిరజ్ సినిమాస్ - చందానగర్ 3.40PM
ఎస్ఆర్ సినిమాస్-వరంగల్, జెమిని కాంప్లెక్స్ - వరంగల్, ముక్తాఎఆర్‌శ్రీనివాస - కరీంనగర్, ఎఎడి - మహబూబ్‌నగర్, శ్రీరామ - సుల్తానాబాద్, యస్ఆర్‌శ్రీనివాస - మంథాని, పివిఆర్ వేణు - నిజామాబాద్, గీతాప్రసాద్ - నిజామాబాద్, విట్రోస్ - మిర్యాలగూడ, SVC జెమిని - మంచిర్యాల, SVC ప్రతిమా - కరీంనగర్, SVC మల్టిప్లెక్స్ - గద్వాల్, పివిఆర్ సినిమా - అర్మూర్, మిరజ్‌సినిమాస్ - రాయచూర్

మల్టీప్లెక్స్ - రూ. 200/-, సిటీ సింగిల్ స్క్రీన్ - రూ. 150/-, డిస్ట్రిక్ట్ సింగిల్ స్క్రీన్-రూ. 110/-
WATCH AND ENJOY WITH YOUR FAMILY AT LOWEST PRICE



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్ 2.30,9.45PM
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.20PM
పెన్నేషన్ సినీమాస్-భైరతాబాద్ 11.30,6.15PM
పివిఆర్ యస్2 ఎ/సి - వరంగల్
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
ప్యారడైజ్ ఎ/సి - కరీంనగర్
ముక్తాశ్రీనివాస ఎ/సి - కరీంనగర్
ఏషియన్ రీతా ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,6.00PM
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.వి.ఎల్ 2.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 2.15,9.15
మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.10PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.40PM
ఎఎంఆర్ - మౌలాలి 1.00,4.15,10.30PM
మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.15AM,10.15PM
మూవీటైమ్ ప్రైమ్‌మాల్ ఎ/సి - సనత్‌నగర్ 4.00PM
మూవీటైమ్ ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.30PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,6.15PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.45,9.40PM
సిపి స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.30PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,4.20PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 4.35,10.45PM
సిపిమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,10.45PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.25,10.35PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.40,7.20PM
ఎఎఎ - అమీర్‌పేట్ 4.00,10.30PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ 10.50AM,7.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
GLOBAL CINEMAS LLP

SUPER HIT.. నేడే చూడండి

people MEDIA FACTORY
cinapple
నరుడి బ్రతుకు నటన
TG VISHWA PRASAD KISHIKESHWAR YOGI
VIVEK KUCHIBHOTLA SUKUMAR BOREDDY DR.SINDHU REDDY
FAHAD ABDUL MAJEED NYX LOPEZ RENGANAATH RAVEE VIPIN NAIR BONEY M JOY
SUDHIR KUMAR SUHAIL VARATTIPALL